వివరాలు పక్కాగా నమోదు చేయాలి

ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

కంది, నవంబర్ 22 : మండలంలో చేపట్టిన సర్వే వివరాలను సక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. కంది మండలంలో చేపట్టిన సర్వే వివరాల ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను శుక్రవారం ఎంపీవో కార్యాలయంలో ప్రారంభించారు. 25 కంప్యూటర్లతో తగిన సిబ్బందిని నియమించి డేటా ఎంట్రీని ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీనివాస్ ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. ఓ పక్క సర్వే కొనసాగుతుందని, ఇప్పటి వరకు సేకరించిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో డేటా ఎంట్రీని పూర్తి చేస్తామన్నారు. ఎంపీవో మహేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఝరాసంగంలో..

ఝరాసంగం, నవంబర్ 22 : ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జడ్పీసీఈవో జానకిరామ్ రెడ్డి డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, కస్తూర్బా గాంధీ, మహాత్మా జ్యోతిబాపూలే హాస్టల్‌లో ప్రారంభమైన కుటుంబ సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. సీఈవో మాట్లాడుతూ ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్ నమోదులో కంప్యూటర్ ఆపరేటర్లు చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా ప్రణాళిక ప్రకారం డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. ఆపరేటర్లు చేసిన డేటా ఎంట్రీని ఎన్యూమరేటర్ తప్పనిసరిగా పరిశీలించి ఓకే చేయాలన్నారు. ఆన్‌లైన్ చేసేటప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. ఎంపీడీవో సుధాకర్, ఎంపీవో వెంకటేశం, ఎపీవో రాజ్‌కుమార్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఉన్నారు.

మోతాదుకు మించి మందులు వాడకూడదు

ప్రతిజ్ఞ చేయిస్తున్న మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్

గుమ్మడిదల, నవంబర్ 22 : ప్రజలు వ్యాధుల బారిన పడినప్పుడు యాంటీబయోటిక్స్ మందులను మోతాదుకు మించి వాడకూడదని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మధుకర్ అవగాహన కలిగించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌ఎసీలో యాంటి బయోటిక్స్ మందులను మోతాదుకు మించి వాడకూడదని సూచించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఏఎన్ఎం, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యసిబ్బందికి ఆయన అవగాహన కలిగించారు. డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రైవేటు దవాఖానల్లో డాక్టర్లు తమవద్దకు వచ్చిన రోగులకు మోతాదుకుమించి యాంటీబయోటిక్స్ మందులు వాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల ప్రాణాలకు హాని కలుగుతుందని తెలిపారు. అనంతరం గుమ్మడిదలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వీరితో పాటు ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాస్‌రావు, పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

బొల్లారం నూతన సీఐ రవీందర్ రెడ్డిని సన్మానిస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

బొల్లారం, నవంబర్ 22 : ఐడీఏ బొల్లారం నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డిని స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సీఐ రాకపై సంతోషం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, జైపాల్ రెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి, విట్టల్‌చారి, రవీందర్ రెడ్డి ఉన్నారు.

ఎంఎల్ ఎస్ పాయింట్ తనిఖీ

ఎంఎల్ ఎస్ పాయింట్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో అశోక చక్రవర్తి

నారాయణఖేడ్, నవంబర్ 22 : నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గల ఎంఎల్ఎస్ పాయింట్‌ను శుక్రవారం స్థానిక ఆర్డీవో అశోక చక్రవర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను, ఫైళ్లను పరిశీలించారు. అక్కడ నిల్వ ఉన్న రేషన్ బియ్యంపై ఆరా తీశారు. గ్రామాలకు రేషన్ బియ్యం సరఫరా చేస్తున్న తీరును స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బియ్యాన్ని సక్రమంగా తూకం వేసి సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సిబ్బందికి పలు సూచనలు చేశారు.

విజయ హోమియో క్లినిక్ సీజ్

సిద్దిపేట, నవంబర్ 22 : సిద్దిపేట జిల్లాలోని విజయ హోమియో క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. పల్వన్ కుమార్ ఆదేశానుసారం డాక్టర్లు ఆనంద్,శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.రేవతితో కలిసి శుక్రవారం సీజ్ చేశారు. పట్టణంలోని భారత్‌నగర్‌లో నిర్వహిస్తున్న హోమియో క్లినిక్ తనిఖీలో రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిర్వహించడం, దవాఖానకు సంబంధించిన ఎటువంటి సర్టిఫికెట్లు లేకపోవడం, రిజిస్టర్ల నిర్వహణ లేకపోవడం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 అనుసరించి, రూల్స్ విరుద్ధంగా నిర్వహించినందుకు గాను సీజ్ చేసినట్లు తెలిపారు. డాక్టర్ అరుణ్ కుమార్, డా క్టర్ శ్రీనివాస్, డాక్టర్ రేవతి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

Andhra Pradesh State Financial Corporation
(Incorporated under the State Financial Corporation Act. LXIII of 1951)
TELANGANA DIVISION , SANGAREDDY BRANCH

PUBLIC NOTICE

The General Public / Financial Institutions / Banks are hereby informed by M/s. APSFC, Sangareddy Branch that 1.Mr.Maddur Bahauddin, S/o Sri Maddur Nawazuddin, Aged about 21 years, and 2. Mr. Maddur Fareeduddin S/o. Sri Maddur Nawazuddin, aged about 23 Years, both are residing H.No. 1-4-551/38, Gulshan Nagar, Bholakpur, Musheerabad, Hyderabad has agreed to offer the following Schedule Properties as Collateral Security by way of Deposit of Title Deeds to M/s APSFC, Sangareddy Branch against the Medium Term Loan of Rs.70.00 Lakhs sanctioned on 14.11.2024 to M/s. Watan Agro Industries, SY.No.175/1/A/1, Dappur Village, Nyalkal Mandal, Sangareddy District represented by its Proprietor Sri Maddur Nawazuddin, S/oSri Maddur Hafeezuddin, Aged about 47 Years, R/o H.No.1-4-551/38, Gulshan Nagar, Bholakpur, Bakaram, Musheerabad, Hyderabad. The Borrower/ Suretiesare entitled to the schedule properties by virtue of Regd. Sale Deed Doc. Nos.1444 of 2023, and 1445 of 2023, dated 15.02.2023 with the office of the SRO, Zaheerabad. Except these Documents they are not having any other Documents for the schedule properties and they are the sole owners of these properties. Hence, anyone having any objections for this proposed mortgage may kindly intimate the undersigned in writing within Seven Days from the date of this notification. Otherwise these properties will be construed as having clear title and will be taken for Mortgage and subsequent objections if any will not be entertained/ binding to us.

SCHEDULE OF PROPERTIES

ITEM NO.1:Regd.Sale Deed Doc.No.1444/2023, dt.15.02.2023 belongs to Mr.Maddur Fareeduddin. Freehold interest in all that Open land admeasuring 1255.80 Sq. Yards, in Sy.No. 91/38/AA/1/4, situated at Hothi-B (V), Zaheerabad Mandal, Sanga Reddy District and bounded by : North: Remaining land of Mohammed Mehrajuddin,South: Other's land, East: Nagshetty Tanda Road and West: Other's land.

ITEM NO.2:Regd. Sale Deed Doc.No.1445/2023, dt. 15.02.2023 belongs to Mr.Maddur Bahauddin. Freehold interest in all that Open land admeasuring 1148.50 Sq. Yards, in Sy.No. 91/38/AA/1/4, situated at Hothi-B (V), Zaheerabad Mandal, Sanga Reddy District and bounded by : North: Remaining land of Mohammed Mehrajuddin, South: Remaining land of Mohammed Mehrajuddin, East: NagshettyTanda Road and West : Other's land.

BRANCH MANAGER
A. P. State Financial Corporation
(Ph. No. 9701535679 &7981394998)
Sangareddy Branch, Plot Nos. 38 & 39, Ground Floor,
APSFC Building, Behind ICICI Towers, Hyderabad- 500032.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 22 : జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్ 2005 ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండోసారి శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 9,10 తేదీల్లో మొదటి సారి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండే యువతీ యువకులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నూతన ఓటరు నమోదు కోసం ఫారం-6తో పాటు తప్పుల సవరణ, చిరునామా మార్పు కోసం ఫారం-8, చనిపోయిన వారి పేర్లను తొలిగించేందుకు ఫారం-7 దరఖాస్తులను సైతం ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

కలెక్టర్‌ను కలిసిన గెజిటెడ్ అధికారులు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 22 : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ శుక్రవారం వల్లూరు క్రాంతిని కలెక్టరేట్‌లోని చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వైద్యనాథ్, డాక్టర్ సంతోష్ కుమార్, వివిధ క్యాడర్ నాయకులు బలరాం, శ్రీనివాస్‌గౌడ్, పర్వతాలు, డాక్టర్ జితేందర్ రెడ్డి, శ్రీవాణి, సాయి బాబా, జిల్లా సుధాకర్, రాజారెడ్డి, నజీర్ పాషా, డాక్టర్ హేమలత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు

అందజేసిన ఎస్పీ రూపేశ్

దిశా నిర్దేశం చేస్తున్న ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 22 : ప్రాథమిక శిక్షణ అనంతరం 361 మంది సివిల్, 116 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు శుక్రవారం జిల్లాలో రిపోర్ట్ చేశారు. వీరికి జిల్లా ఎస్పీ రూపేశ్ నియామకపత్రాలు అందజేసిన పోలీసు శాఖలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని సూచించారు. విధుల్లో ఎలాంటి అలసత్వం చూపినా శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఎస్పీ స్పష్టం చేశారు. క్రమ శిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏవోఈ కల్యాణి, కార్యాలయ సూపరింటెండెంట్లు అశోక్, వెంకటేశం, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

కోహెడ, నవంబర్ 22: మండలంలోని గుండారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం జరుపుకొన్నారు. డీఈవోగా కల్యాణి, ఎంఈవోగా రోహిత్, హెచ్‌ఎంగా నందిని విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మంజుల, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, సంధ్యారాణి, నరేందర్, శ్రీలత పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

పేకాట స్థావరంలో పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

పది మందిని అరెస్ట్ చేసినట్లు దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్‌దీప్ తెలిపారు. శుక్రవారం సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు,దౌల్తాబాద్ పోలీసులు దాడి చేసి జూదం ఆడుతున్న పది మందిని అదుపులోకి తీసుకోగా మరి కొంత మంది పారిపోయినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.17వేల నగదు,14 మోటర్ సైకిళ్లు,11 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

‘ఆరోగ్యం’పై విద్యార్థులకు అవగాహన

జిన్నారం, నవంబర్ 22 : మండల కేంద్రం జిన్నారంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై జిన్నారం వైద్య సిబ్బంది శుక్రవారం అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో మోసగించిన యువకుడిపై కేసు

కల్హేర్, నవంబర్ 22 : ప్రేమ పేరుతో ఇద్దరూ రెండేండ్లు కలిసి చెట్టపట్టాలేసుకొని పెండ్లి చేసుకుందామని చెప్పగానే కనిపించకుండాపోయిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశం తెలిపారు. కల్హేర్ మండలం ఘత్తేపూర్ గ్రామానికి చెందిన యువతి, నారాయణఖేడ్ మండలం పంచగామా గ్రామానికి చెందిన భీమేశ్ యాదవ్ (27) ఇద్దరూ డిగ్రీ కళాశాలలో చదువుకున్నారు. ఇద్దరికి పరిచయం ప్రేమగా మారింది. పెండ్లి చేసుకుందామని యువతి, యువకుడితో చెప్పగానే తప్పించుకొని పారిపోయాడు. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆకట్టుకుంటున్న బాల వైజ్ఞానిక ప్రదర్శన

జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ న్యాయనిర్ణేతలతో డీఈవో వెంకటేశ్వర్లు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 22 : జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం స్థానిక సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 2758 మంది విద్యార్థులు సందర్శించారు. జిల్లా స్థాయిలో మొత్తం 706 ప్రదర్శనలు పాల్గొనగా, ఇన్‌స్పైర్‌కు సంబంధించి 89 ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. రెండో రోజు 30 పాఠశాలల నుంచి 1326 మంది బాలురు, 1432 మంది బాలికలు మొత్తం 2758 మంది విద్యార్థులు సైన్స్ ఫేర్‌ను సందర్శించారు. విద్యార్థులు వినూత్న తరహాలో రూపొందించిన వివిధ ప్రదర్శనలను వారు తిలకించారు. ఆయా ఎగ్జిబిట్ల గురించి సంబంధిత విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రదర్శనలో ఉంచిన ఎగ్జిబిట్లను న్యాయనిర్ణేతలు పరిశీలించారు. జిల్లా స్థాయిలో ఎంపికయ్యే ప్రదర్శనలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నాయి. ఇదిలా ఉండగా, మూడు రోజుల పాటు జరిగే జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ముగియనున్నది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, మండల విద్యాధికారులు, ఆయా కమిటీల కన్వీనర్లు జాకీర్ హుస్సేన్, విద్యాసాగర్, టీచర్లు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బొల్లారం, నవంబర్ 22 : బొల్లారం పారిశ్రామిక వాడలోని పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పాత కార్యాలయ ఆవరణలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీశ్ కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాజయ్య సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వందల మందికి వైద్య బృందం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు గోపాలమ్మ, కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రమణయ్య, పరశురామ్, చక్రపాణి, లఖన్, ఉద్యానంద్, శేఖర్, తివారి, మమత దవాఖాన వైద్య బృందం పాల్గొన్నారు.

ఖాజీపల్లిలో కంటి వైద్య శిబిరం

జిన్నారం, నవంబర్ 22 : ఖాజీపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వారికి కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు అవసరమైన మందులు అందజేశారు. దృష్టి లోపం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని దండే రమాకాంత్ తెలిపారు.

విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు శంకుస్థాపన

రామచంద్రాపురం, నవంబర్ 22 : డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామని కార్పొరేటర్ పుష్పానగేశ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీ సండే మార్కెట్ బస్సు రూట్‌లో రూ.17 లక్షలతో చేపడుతున్న విద్యుత్ పోల్స్ ఏర్పాటు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం బాలవిహార్ పార్కులో జరుగుతున్న సుందరీకరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఏఈ ప్రభు, నాయకులు నవీన్‌గౌడ్, ఐలేశ్, పీటర్, మల్లేశ్, హబీబ్, నగేశ్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

కంది సాగు ఆశాజనకం

- సకాలంలో సస్యరక్షణ చర్యతో అధిగ దిగుబడి
- పూత, కాత దశలో జాగ్రత్తలు తప్పనిసరి
- జహీరాబాద్ నియోజకవర్గంలో 45 వేల ఎకరాల్లో కంది సాగు
- పెరగనున్న పంట దిగుబడులు

జహీరాబాద్, నవంబర్ 22 : జహీరాబాద్ డివిజన్ పరిధిలో రైతులు కంది పంటను అధికంగా సాగు చేశారు. ఈఏడాది కురిసిన వానలను తట్టుకొని పంట ఆశాజనంగా ఉన్నది. అధిక వర్షాల కారణంగా మినుము, పెసర, పత్తి, సోయాబీన్ తదితర పంటల దిగుబడి తగ్గడంతో కంది పంటపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. దీనికితోడు ప్రస్తుతం మార్కెట్‌లో పుప్పు ధాన్యాలకు అధిక డిమాండ్ ఉన్నది. కంది పంట సాగుతో రైతులకు మంచి ఆదాయం రావాలంటే సస్య రక్షణ చర్యలు చాలా కీలకమని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అంటున్నారు. మరీ ముఖ్యంగా కందిలో వచ్చే వివిధ రకాల తెగుళ్ల ప్రభావం పంటపై పడకుండా తగు చర్యలు తీసుకోవాలి సూచిస్తున్నారు.

అంతర పంటగా కంది సాగు..

వానకాలంలో రైతులు ప్రధానంగా సోయాబీన్, మినుము, పెసర, మొక్కజొన్న పంటలో అంతర పంటగా కందిని సాగు చేస్తారు. ఆయా పంటలు మూడు నెలల్లో కోతకు రావడంతో కంది పంటకు చీడపురుగులు అశించకుండా సంరక్షిస్తుంటాయి. జూన్, జూలై నెలల్లో విత్తుకున్న కంది 160-180 రోజుల్లోనే కోతకు వస్తుంది. ఈ ఏడాది కురిసిన వర్షాలకు కంది ఏపుగా పెరిగి ప్రస్తుతం పూత, కాత దశలో ఉంది ఈదశలోనే నీటి ఎద్దడి ఉన్నా, అవసరానికి మించి ఎక్కువ తడి ఇచ్చినా పూత రాలి దిగుబడి తగ్గుతుంది. ఈ క్రమంలో పూత దశలో అశించే తెగుళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయాధికారులు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పూత రాలుడు నివారణకు 8-10 లీటర్ల నీటికి ప్లానోఫిక్ 2మి.లీ చొప్పున కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. పంటకు రోగాలు సోకిన వెంటనే గుర్తించి మీకు చేరువలో ఉన్న వ్యవసాయాధికారులకు సంప్రదించి వారి సూచనల మేరకు మందులు పిచికారీ చేయాలి.

జహీరాబాద్‌లో పూత దశలో ఉన్న కంది పంట (ఫైల్)

సస్యరక్షణ చర్యలతో అధిగ దిగుబడి..

కంది పంటను ప్రతి రోజు పరిశీలించడంతో పాటు చీడపురుగులు, తెగుళ్లు ఆశించకుండా సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. ఫలితంగా అధిక దిగుబడులు సాధించవచ్చు. పూత, కాత దశలో ఉన్నప్పుడు పచ్చపురుగు, లద్దెపురుగు, పేనుబంక వంటి తెగుళ్లు ఆశించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారులకు సంప్రదించి కంది ఆశించే తెగుళ్లు, చీడపురుగులను సకాలంలో నివారణ చర్యలు తీసుకుంటే అధిగ దిగుబడులను సాధించవచ్చు.

-భక్షపతి, ఏడీఏ, జహీరాబాద్

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు (ఫైల్)

తర్వాత మాత్రమే పంటను కోయాలి. కారణం పూత రెండు నెలల వరకు వస్తూనే ఉంటుంది. ఎండిన తర్వాత కల్లెతో కొట్టి కాయల నుంచి గింజలను వేరు చేయాలి. కందులను బూడిదతో కలిపి, వేపాకు కలిపి గానీ నిల్వ చేయాలి. నిల్వ చేసేటప్పుడు పురుగులు అశించకుండా ఉండేందుకు బాగా ఎండబెట్టాలి. ఇలాంటి చర్యలు తీసుకోవడం వల్ల కంది పంటలో అధిగ దిగుబడి సాధించవచ్చు. పెట్టిన పెట్టుబడి పాటు లాభాలు వచ్చే అవకాశం ఉంది.

రైతులకు భరోసా..

ఒకే రకమైన పంటను సాగు చేస్తే వాతావరణ అనుకూలించని సందర్భాల్లో రైతులు నష్టపోతున్నారు. అలాంటి నష్టాలను పూడ్చుకోవడానికి చాలా మంది రైతులు ఏకకాలంలో రెండు, మూడు పంటలను సాగు చేస్తారు. ప్రధాన పంటల్లో అశించిన స్థాయిలో దిగుబడి రాకపోయినప్పటికీ అంతర పంటలతో ఆ నష్టాన్ని పూడ్చుకొని రైతులు గట్టెకుతున్నారు. అందులో భాగంగా సోయాబీన్, మినుము, పెసర, పత్తి, మొక్కజొన్న పంటల్లో అంతర్ పంటగా కందిని సాగు చేస్తారు. గతేడాది 6,300 ఉండగా, ఈ ఏడాది కంది పంటకు ప్రభుత్వం రూ. 7,550 మద్దతు ధర ప్రకటించింది. దీంతో అధిక వర్షాల వల్ల ఆయా పంటల దిగుబడి తగ్గిపోవడంతో కంది సాగు చేసిన రైతులకు కాసులు కురిసే అవకాశం ఉంది.

తెగుళ్లు, చీడ పురుగుల నివారణ చర్యలు

కందిలో పూత దశలో ఉన్నప్పుడు ఎర్రని లేదా నారింజ రంగు మచ్చలు, నల్లని గీతలు ఉన్న పెంకు పురుగులు అశించి మొగ్గలను తింటాయి. దీంతో పూత తగ్గిపోతుంది. ఈ పురుగులను గమనించి వెంటనే ఉదయం పూట వాటిని ఏరి మంటల్లో కాల్చివేయాలి. ఇది కాకుండా మరక మచ్చల పురుగు లార్వాలు, అకులను, కాయలను కలిపి గూడిలా చేసి తింటాయి. వీటి నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరోఫ్లెరిపాస్, ఒక మి.లీ. డైక్లోరోవాస్ చొప్పున కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 10 లీటర్ల నీటికి స్పైనోసాడ్ 3మి.లీ చొప్పున కలిపి పిచికారీ చేయాలి. అకుపచ్చ పురుగు పంట పెరిగే దశలో అశించి నష్టపరుస్తుంది. కానీ కొన్ని సమయాల్లో పూత దశలోనూ దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. లద్దె పురుగు పూత దశలో గూడులా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారు అయ్యేటప్పుడు మొగ్గలను దగ్గరకు చేర్చి గూడు కట్టి గింజలు తినడం వల్ల పంట ఎక్కువ నష్టం వాటిల్లుతుంది. విత్తనం మొలకెత్తే దశలో ఈ పురుగు అశిస్తే పంటకాలం మొత్తం దీని ప్రభావం ఉండే అవకాశం ఉన్నది. తద్వారా పంట తీవ్రంగా నష్టపోతుంది. దీని నివారణకు లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2.మి.లీ. చొప్పున కలిపి పూత దశలో పిచికారీ చేయాలి. కంది కాయలు ఎండిన తర్వాత కోయాలి.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న అయ్యప్పస్వాములు

సదాశివపేట, నవంబర్ 22 : పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఈ నెల 24న నిర్వహించే 18వ మహాపడి పూజకు రావాలని ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం బత్తుల అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో చింతా ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, బత్తుల అనిల్‌గురుస్వామి, అన్నిశెట్టి వీరకుమార్ స్వామి, రవి గురుస్వామి, పృథ్వీరాజ్ గురుస్వామి, సాయిగురుస్వామి, అనిశెట్టి సుకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరించాలి

కోహీర్, నవంబర్ 22 : అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు 23వ తేదీ నుంచి రెండు రోజుల పాటు దరఖాస్తులను స్వీకరించాలని తహసీల్దార్ బాలశంకర్ ఆదేశించారు. శుక్రవారం కోహీర్ పట్టణంలోని తహసీల్‌లో ఆయా గ్రామాల బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ డిసెంబర్ చివరి నాటికి 18 యేండ్లు నిండే ప్రతి ఒక్క వ్యక్తి పేరును ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణకు పోలింగ్‌స్టేషన్‌లో అందుబ